నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 శనివారం 3 జూన్ 2023

బీసీ కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని నేరేళ్లపల్లి గ్రామంలో బీసీ కమిటీ హాలుకు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు .అనంతరం అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన నారాయణ గౌడ్కు త్రీ వీలర్ స్కూటీని అందజేశారు. ఆయన వెంట డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి. ఎంపీటీసీ లింగు నాయక్. సర్పంచ్ ఖలీల్. జగన్ నాయక్ .పి శ్రీనివాసరావు.. తోపాటు పలువురు ఎమ్మెల్యే వెంట ఉన్నారు

లుంబిని ఆధ్వర్యంలో తెలంగాణ ఉత్సవాలు

నవతెలంగాణ -మహబూబ్‌నగర్



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను లుంబిని హైస్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం దగ్గర అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ యొక్క పోరాట చరిత్రను పాఠశాల డైరెక్టర్ కె లక్ష్మణ్ గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తొమ్మిది ఏండ్ల వ్యవధిలోనే ..

తెలంగాణ స్థిరమైన ఆర్థిక ప్రగతి

- దేశ తలసరి ఆదాయం కంటే రాష్ట్ర తలసరి ఆదాయం రెట్టింపు
- రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్
- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ సంబురాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



9 ఏళ్ల స్వల్ప వ్యవధిలోని తెలంగాణ రాష్ట్రం స్థిరమైన ఆర్థిక ప్రగతి సాధించిందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన మహబూబ్ నగర్ లో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అంతకుముందు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మంత్రి సందేశమిస్తూ తలసరి విద్యుత్ వినియోగంలోనూ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని, ధాన్యం కొనుగోలులో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, కంటి వెలుగు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్,అమ్మఒడి, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, ఆసరా పింఛన్లు, గొర్రెల పంపిణీ, దళిత బంధు, ఉచిత చేప పిల్లల పంపిణీ, సామాజిక వర్గాల వారికి ఆత్మగౌరవ భవనాల నిర్మాణం, సన్న బియ్యంతో విద్యార్థులకు భోజనం, జిల్లాకో మెడికల్ కళాశాల వంటివి ఎన్నో అమలు చేసి దేశ, విదేశాల నుంచి ప్రశంసలు అందుకుంటున్నదని, తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుందని చెప్పుకునే స్థాయికి రాష్ట్రం చేరుకున్నదని అన్నారు. ఒకప్పుడు కరువు జిల్లా వలసల జిల్లా అయిన మహబూబ్ నగర్ జిల్లా ఇప్పుడు పచ్చని పంటలకు నిలయంగా ఉందని, పాలమూరులో దొరికే వ్యవసాయ పనుల కోసం ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు పాలమూరు కు వలస వస్తున్నారంటే జిల్లా సాధించిన ప్రగతిని అర్థం చేసుకోవాలని అన్నారు .వ్యవసాయ రంగంతో పాటు, విద్య, వైద్యం, ఆరోగ్యం, పరిశ్రమలు, సంక్షేమం, తదితర అన్నీ రంగాలలో మహబూబ్‌నగర్ జిల్లా గడచిన 9 ఏళ్లలో ఎంతో అభివృద్ధిని సాధించిందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లాను మరింత అభివృద్ధి చేయడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం మంత్రి వివిధ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించారు.జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ,దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషతు ఉపాధ్యక్షులు కోడుగల్ యాదయ్య, మున్సిపల్ చైర్మన్ కె సి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్గౌడ్, డీసీసీబీ ఇంచార్జి అధ్యక్షులు కొరామోని వెంకటయ్య, జిల్లా రైతుబంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్ ,జిల్లా గొర్రెల కాపరుల పెంపకం సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్,రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామరావు తదితరులు పాల్గొన్నారు.



హన్వాద :మండలంలోనీ అన్ని గ్రామ పంచాయతీల దగ్గర ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్వాడీల్లో తహసీల్దార్ మండల పరిషత్ పోలీస్ స్టేషన్ కార్యాలయాల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ సంబరాలు జాతీయ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలరాజ్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు ఆత్మబలిదానాలు చేసుకొని కొట్లాడి సాధించుకున్న రోజు అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, మండల నాయకులు సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ కార్యాలయాలపై జూన్ 2న తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయం ప్రైవేట్ కార్యాలయాలపై ఆయా శాఖల అధికారులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పై ఎస్ఐ జయప్రసాద్, గ్రామపంచాయతీపై సర్పంచ్ విజయలక్ష్మి, పశువైద్య కార్యాలయం పై డాక్టర్ రఘురాం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంపై పిఎసిఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం పై వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, శాఖ గ్రంథాలయం పై జెడ్పీటీసీ జరుపుల కళ్యాణి. మండల ప్రజా పరిషత్ కార్యాలయం పై మండల అధ్యక్షురాలు కమల, వెలుగు కార్యాలయం పై ఏపిఎం నాగరాజు,తహసీల్దార్ కార్యాలయం పై తహసీల్దార్ శ్రీనివాస్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్,మాజీ ఎంపీపీ బి.యాదగిరి గౌడ్,ఎంపీడీవో కృష్ణారావు గ్రంథాలయ శాఖ నిర్వహకులు లలిత, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

మహబూబ్ నగర్ : కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు చేసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జహంగీర్ పాషా ఖాద్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి లో ముందుకుసాగుతూ దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. రాష్ట్ర ఎక్సైజ్, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లా, మహబూబ్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి హయాంలో పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో 25వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 4వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని హెచ్ బీ ఫంక్షన్ హల్ లో వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్. ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. వేసవి శిబిరంలో పాల్గొన్న వారికి మంత్రి. ఎంపీ చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. అదే విధంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ చైర్మన్ లక్ష్మణ్, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య ఉపాధ్యక్షులు హమీద్ అలీ, కోశాధికారి తిరుపతయ్య, సీనియర్ క్రీడాకారులు ఖాజాపాష, మహేష్, షరీఫ్, ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. మండల అధికారులు తమ తమ కార్యాలయాలపై జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ ఆంజనేయులు, పోలీస్ స్టేషన్ పై సైదయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్,ఆర్ఐ యాదయ్య,సర్పంచులు పార్వతమ్మ రాజేశ్వర్, శామంతకమని బాలవర్ధన్ రెడ్డి, పెరికిటి వెంకట్రాంరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రఘు యాదవ్, రక్షిత శ్రీనివాస్ రెడ్డి, నీలేష్, ఆంజనేయులు, ఎంపిటిసిలు, పద్మమ్మ అడివయ్య, కోట్ల రాములమ్మ, సెక్రటరీలు రాఘవేందర్ రెడ్డి,హాజీ, రవి,మంజుల,అనురాధ,అలవేలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్: పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి పదంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీకే నరసింహ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భం జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ జాతీయ జండా ను ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ రాములు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు రమణారెడ్డి, లక్ష్మణ్, ఏఆర్‌డిఎస్ పి శ్రీనివాసులు, ఏవో రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పటు అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయ పై ప్రభుత్వ కార్యాల పైన జాతీయ జెండాలను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం పైన ఎంపీపీ సుదర్శన్ జాతీయ జెండాను ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయం పై తహసీల్దార్ రాజు రెడ్డి, వ్యవసాయ కార్యాలయం పైన ఏవో సిద్ధార్థ, పిఎసిఎస్ కార్యాలయంపై చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్పై ఎస్సై రామలాల్ నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి పై డాక్టర్ మణి ప్రియ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శశిరేఖ బాలు, వైస్ ఎంపీపీ తిరుపతమ్మ, ఎంపీటీసీ సభ్యులు గౌస్, సర్పంచులు రాధిక వెంకట్ రెడ్డి, మంగమ్మ శ్రీనివాసులు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని రక్షకభట నిలయంలో సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, మహిపాల్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హనుమ గళ్ళ నర్సింలు,రమేష్ నాయక్, రాజాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


మహబూబ్ నగర్‌లో..




హన్వాడలో..


మహమ్మదాబాద్‌లో..


మహబూబ్ నగర్‌లో..


బాలానగర్‌లో..


మిడ్జిల్‌లో..


రాజాపూర్‌లో..

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ - మిడ్జిల్

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నంత పాఠశాల కు పాఠశాల పూర్వ విద్యార్థి ఎన్నారై జయప్రకాశ్ రెడ్డి 85 వేల రూపాయలు కంప్యూటర్ ఇష్టం ప్రింటర్ తండ్రి కీర్తిశేషులు ఎలుగొండ బాల్ రెడ్డి జ్ఞాపకార్థకంగా హెచ్ఎం రవికుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విదేశాలలో స్థిరపడి చదువుకున్న పాఠశాలకు కంప్యూటర్ అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. దాతల సహకారంతో మరియు ప్రభుత్వ సహకారంతో పాఠశాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విద్యార్థులకు కూడా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రాధిక వెంక రెడ్డి , ఎంపీటీసీ సభ్యులు గౌస్, ఉపసర్పంచ్ మల్లమ్మ, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోగా కొండ్గురు నరసింహులు పనిచేశారు. అనంతరం ప్రభాకర్తి నరసింహులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కొనేన్లుగా పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతనికి రావాల్సిన 38వేల రూపాయలు చెక్కును పిఏసిఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం చెక్కులు అందజేశారు.ఆయన వెంట సహకార సంఘం డైరెక్టర్ గుడిసెల యాదయ్య శ్రీకాంత్ రెడ్డి సీఈవో శ్యాంసుందర్ రామయ్య పాల్గొన్నారు

అనారోగ్యంతో రాములు గౌడ్ మృతి

నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని ఈడిగానిపల్లి మాజీ సర్పంచ్ గోర రాములు గౌడ్. 75 శుక్రవారం మధ్యాహ్నం తుదిశ్వాసవిడిచారు.విసయం తెలుసుకున్నా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి ఇంటి సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఇటీవల ఇటీవల ఆయన భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందినది విధితమే. ఈ కార్యక్రమంలో రాజాపూర్ సర్పంచుల సంఘం అధ్యక్షులు బచ్చిరెడ్డి హనుమగాండ్ల, నర్సింహులు, నరహరి,రమేష్ నాయక్,వెంకట్ రాజు,ఈద్గాన్ పల్లి శ్రీనివాస్ అలివేల మరియు తదితరులు ఉన్నారు. .

కమిటీకి స్థలం చూపించండి

నవతెలంగాణ -బాలానగర్

మార్కెట్ కమిటీకి స్థలం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గం శుక్రవారం మండల తహసీల్దారును సర్వే చేసి భూమి చూయిస్తే ఆఫీసు నిర్మించుకుంటామని తెలిపారు. రైతులకు అనుకూలంగా సీసీ రోడ్డు వేసుకుంటామని మండల తహసీల్దార్ శ్రీనివాస మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని పాలకవర్గం కోరారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వే లేనందున అనేక ఇబ్బందులు పడుతున్నాము. కొత్త సర్వేలు వచ్చాడు. వారం రోజుల్లో తమ సమస్య పరిష్కరించి సర్వే చేయిస్తానని హామీ ఇచ్చారు. వారి వెంట పాలకవర్గం జగన్ నాయక్ ఉన్నారు.

ఈద్గాన్ మాజీ సర్పంచ్ కన్నుమూత

నవ తెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గోర రాములు గౌడ్ శుక్రవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్నా డీసీ ఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి ఇంటి సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చిరెడ్డి,హన్మగళ్ళ నర్సింహులు,నరహరి,రమేష్ నాయక్,వెంకట్ రాజు,ఈద్గాన్ పల్లి శ్రీనివాస్అలివేల తదితరులు ఉన్నారు.

ఘనంగా రామకృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండల్ అభిమన్యు యువసేన అధ్యక్షులు రామకృష్ణ గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువనేత చించొడ్ అభిమన్యు రెడ్డి బాలానగర్ జడ్పీటీసీ కల్యాణి లక్ష్మణ్ నాయక్ యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, ఎంపీటీసీ స్నేహలత నాగేందర్ నాయక్, పార్టీ నాయకులు నాగిరెడ్డి పుల్లారెడ్డి,సర్పంచ్ భాస్కర్ నాయక్, చిరంజీవి,సూర్య, శ్రీను నాయక్ నజీమ్ బేగ్,లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు

పవిత్రహజ్ యాత్ర లో ప్రజల క్షేమం కోసం దువా చేయాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పవిత్ర హజ్ యాత్ర లో మక్కా, మదీనాలో ప్రజల క్షేమం దువా చేయాలని జామీయ మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అహ్మద్ సనా, అబ్దుల్ జకీ అన్నారు. జిల్లా కేంద్రంలోని జామీయ మజీద్ లో శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ఈ ఏడాది పవిత్ర హజ్ కు వెళుతున్న 70 మంది యాత్రీకులను ఘనంగా సన్మానం చేశారు. పూలమాలలు, మహెరుమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజ్ యాత్ర చేయాలని ప్రతి ఒక్క ముస్లిం కోరుకుంటాడని, కాని కొందరికే ఆ అదృష్టం దక్కుతుందన్నారు. హజ్ యాత్రీకులను సన్మానించుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. దేశం. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం జిల్లా హజ్ యాత్రీకులు దువా చేయాలని కోరారు. అనంతరం మౌలానా సఫీర్ అహ్మద్ ప్రత్యేక దువా చేశారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు సమద్ ఖాన్, కోశాధికారి మహ్మద్ ఇసాక్, సభ్యులు సయ్యద్ సుల్తాన్. మహ్మద్ అజీజ్, జఫర్ అలీ, మక్బూల్, అజహర్, జహంగీర్ పాషా ఖాద్రీ, మహ్మద్ మతీన్, కలీంబేగ్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్

రాజపూర్ మండలంలోని సింగమ్మగూడ తండా గ్రామ పంచాయతీలో వీస్లవత్ తండా కు చెందిన వీస్లవత్. రతిబాయ్, హర్యా నాయక్ (60) అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయాన్ని పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపారు. వారి మృతికి సంతాపం తెలిపి ఆర్థిక సాయన్ని ప్రకటించారు. అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. ఈకార్యక్రమంలో లిగ్రామ సర్పంచ్ చాందినర్సింహ నాయక్ ,పార్టీ గ్రామ అధ్యక్షులు రంజిత్ నాయక్,నరేష్ నాయక్,రఘునాయక్, సీతరామ్ నాయక్,శ్రీనివాసులు నాయక్ ఠాగూర్ నాయక్,బాల్కోటి నాయక్,లక్ష్మణ్ నాయక్,యస్.బి నాయక్ అన్నారు.

స్కూల్ స్వీపర్ల కు న్యాయం చెయ్యాలి

- జెడ్పీ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జిల తో నిరసన

నవతెలంగాణ-మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్లకు న్యాయం చేయాలని స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన డిమాండ్ చేశారు. శుక్రవారం జడ్పీ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భావించి పది సంవత్సరాలు గడిచిన స్వీపర్ల జీవితాల్లో చీకటే మిగిలి పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా పాఠశాల పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లు నెలకు 1623 రూపాయల వేతనంతో పని చేయించుకోవడం పట్ల ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి గట్టన్న ఆవేదన వెలిబుచ్చారు. 61 సంవత్సరాలు నిండిన వారిని రిటైర్మెంట్ పేరు తో తొలగిస్తున్నారని అయన తెలిపారు. వారికి కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్ కూడా ఇవ్వడం లేదని అన్నారు. అనేక మంది స్వీపర్లు రెగ్యులరైజ్ అవుతామని ఆశతో కొన ఊపిరి దాకా పనిచేశారని, వారు డ్యూటీలో చనిపోయిన వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా పాఠశాల స్వీపర్ల కు చేస్తున్న అన్యాయం పట్ల నాగరిక సమాజం నిరసన తెలుపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణం స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్ల సంఘం నాయకులు బాల గౌడ్, చంద్రాయుడు, బాల నాగయ్య శ్రీరాములు, నరసింహులు, వెంకటయ్య, పాషా, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య పాల్గొన్నారు.



సోనియమ్మ వల్లే తెలంగాణ రాష్ట్రం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధు సూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి క్లాక్ టవర్ వరకు పట్టణంలో పెద్ద ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించి అక్కడే సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దశాబ్దాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన తెలంగాణ తల్లి శ్రీమతి. మాట్లాడుతూ తెలంగాణ ఆశయాలు నెర వేర్చాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలు ఏ లక్ష్యం కోసం కోట్లాడారో ఆ లక్ష్యం నెరవేరలేదన్నారు, బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికక్కడ అవినీతికి పాల్పడుతూ రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అడ్డగోలు పాలనతో 4,50,000 కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ సర్వనాశనం చేసిందన్నారు, మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలకు జీతాలు ఇవ్వడానికి అప్పులు చేయాల్సిన పరిస్థితి



దాపరించిందని జీయంఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ డీసీసీ అధ్యక్షులు రంగారావు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్, సంజీవ్ ముదిరాజ్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు . వసంత రాఘవేంద్ర రాజు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, పార్టీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు సాయి బాబా, రాములు యాదవ్ , జహీర్ అక్తర్ , బెనహర్, సిరాజ్ ఖాద్రీ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముకుందం రమేష్, జిల్లా అధ్యక్షులు అవేజ్, మహబూబ్నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లు నరసింహారెడ్డ, జిల్లా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : యువకుల బలిదానాలు చూసే సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం విచారని మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు అన్నారు. టీపీసీసీ పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంతో పాటు గాదిర్యాల్, జూలపల్లి, దేశయపల్లి, నంచర్ల, చౌదర్పల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ఆవిష్కరించారు.తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ... చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, ముకుందం, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, నాగయ్య,బాలరాజ్ గౌడ్, వెంకటేష్, భరత్, షఫీ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





నల్లచెరువుపై సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పై సెంట్రల్ లైటింగ్ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లచెరువును అభివృద్ధి చేయడంతో పట్టణంలో భూగర్భ జలాలు పెరిగాయన్నారు. ట్యాంక్ పండుగ మారడంతో వనపర్తికి నల్ల చెరువు తలమానికంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి, వనపర్తి మున్సిపల్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ప్రజా ప్రతినిధులు అధికారులు జిల్లా ప్రజలు పాల్గొన్నారు.

చెరువులో పడి మహిళ మృతి

నవతెలంగాణ -ఆత్మకూరు

చెరువులో పడి మహిళా మృతి చెందిన సంఘటన ఆత్మకూరు పట్టణంలోని శ్రీ పరమేశ్వర స్వామి చెరువు నందు శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చెరువులో శవం తెలియాడుతుండగా గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆమె దగ్గర ఉన్నటువంటి చిట్టిలలో ఫోన్ నెంబర్లు పరిశీలించి ఫోన్లు చేయగా వారి కుమార్తెలు వచ్చి చూసి తమ తల్లిగా గుర్తించారు. తెలుగు శివమ్మ (55) గుర్తించారు. ఈమె పండ్ల వ్యాపారం చేసేదని తెలిపారు. పెద్ద కుమార్తె బాలేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి

రైతు దినోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి :దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించనున్న "తెలంగాణ రైతు దినోత్సవం" ఏర్పాట్లను సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం నాగవరం సమీపంలోని రైతు వేదిక వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "తెలంగాణ రైతు దినోత్సవం" వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, త్రాగునీరు, భోజన వసతి, కుర్చీలు వంటి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి వేణుగోపాల్, డిపిఓ సురేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, ఉద్యాన శాఖ అధికారి సురేష్, డీఈవో గోవిందరాజులు, కలెక్టరేట్ ఏవో రాజేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, సుధీర్ రెడ్డి, దానయ్య, అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాలుగా సాగిన మౌన పోరాటం

- 1200 మంది అమరుల త్యాగం
- 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం

నవతెలంగాణ- వనపర్తి



రాష్ట్ర తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 11వ తేదీన తెలంగాణ సాహిత్య దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్య దినోత్సవం సందర్భంగా 11వ తేదీన నూతనంగా నిర్మించిన టౌన్ హాల్లో ఉదయం 10 గంటల నుండి"కవి సమ్మేళనం" ఏర్పాటు చ్దేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కవి సమ్మేళనం పాల్గొనదలచిన జిల్లాలోని తెలుగు, ఉర్దూ కవులు ' లితెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతిలి" అనే శీర్షిక పై వారి పద్య, గద్య కవితలు రాసి అట్టి కాపీని జూన్ 7వ తేది లోగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అప్పగించవలసినదిగా కోరారు. కవిత్వము 20 పంక్తులకు మించకుండా ఉండాలని, కవిత్వంతో పాటు వారి పేరు, సెల్ నెంబరు విధిగా రాయాలని సూచించారు. 7వ తేది తర్వాత వచ్చిన కవితలను పరిగణించబడవని తెలిపారు. ఎంపిక అయిన కవిత్వాల కవులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి ఆహ్వానించడం జరుగుతుందని తెలియజేశారు. కవితా కాపీలను రూమ్ నెం.29, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయము, ఐ.డి. ఓ.సి, వనపర్తి యందు ఈ నెల 7వ తేదీ లోపు సమర్పించవలసిందిగా కోరారు. జిల్లాలోని కవులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో గ్రామానికి చెందిన పూజారి శ్రీనివాసులు గురువారం చనిపోవడం జరిగింది .ఇతను పిఎసిఎస్ రేచింతల సొసైటీ నందు 1989 నుంచి 2018 వరకు విధులు నిర్వహించారు. ఇట్టి విషయం తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్ వీ లక్ష్మి కాంత్ రెడ్డి వారి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దహన సంస్కారాల నిమిత్తం ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు కుమ్మరి వెంకటన్న, మాజీ సర్పంచ్ మురళీధర్ రావు కుమారుడు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం



వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రదాత ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పలాభిషేకం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది విద్యార్థులు బలిదానం తో చె ల్లించి పోయిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి, వెంకట్రాంరెడ్డి సుబ్రమణ్యం, ఆంజనేయులు వీపనగండ్ల గ్రామ అధ్యక్షులు నక్క విష్ణు భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ నందు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షుడు నలగొండ శ్రీనివాసులు, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, నాయకులు రహమతుల్లా, మొబైల్ ఖాజా ,గాండ్ల రఘు, వినయ్ కుమార్ రెడ్డి, బాలగౌడ్, రవీంద్ర ,ఖాజన్న, కుర్సీద్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలను బీఎస్పీ బహిష్కరణ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

బహుజన్ సమాజ్ పార్టీ వనపర్తి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ పాల్గొన్నారు. మన జాతీయ పతాకాన్ని ఎగురవేసి, తెలంగాణ అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి పాలనలో కురుకుపోయిందని ప్రభుత్వ పథకాలు ప్రజల పతనాలు గా మారాయని , ప్రభుత్వ స్కీములన్నీ కల్వకుంట్ల కుటుంభం స్కాములుగా వారికి వారి మంత్రులకు వరాలుగా మారాయన్నారు. ఈ పదేళ్ల పాలనలో ఉచిత పథకాల చాటున ఉన్నదంతా దోచుక తింటున్నారని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అధోగతిలో వుంచి కోలుకోలేని అగాథంలోకి నెట్టివేసి భవిష్యత్తు తరాల జీవితాలను అంధకారమయం చేశారని ఆయన మండిపడ్డారు.కల్వకుంట్ల కుటుంభం చేతిలో మరియు కొంతమంది దొరలు ,రెడ్లచేతిలో బంధీ అయ్యిందని అందుకే ఈ అవినీతి అక్రమాల బారాస ప్రభుత్వాన్ని తక్షణమే దింపి వేయాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు . మద్యం మత్తులో మునిగి ప్రజలు , గంజాయి మత్తులో మునిగి యువత జీవితాలు నాశనం అవుతూంటే ప్రజల,యువకుల జీవితాలతో చెలగాటం ఆడుతూ మరో వైపు ప్రజాకర్షక పథకాలతో మభ్య పెడుతూ ఓట్ల గారడీ రాజకీయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కొత్త రెవెన్యూ చట్టం తెచ్చి ధరణి పేరిట రైతుల , రియల్టర్ల ,ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేసిన దొరని తక్షణమే దింపక పోతే తెలంగాణ ప్రజలకు,బహుజనులకు బతుకు లేదు భవిష్యత్తులో మెతుకు లేదని ఈ అవినీతి పాలనకు అంతం అందించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గద్దం మహేశ్ , అసెంబ్లీ అధ్యక్షులు గట్టు మన్నెం, బివిఎఫ్. జిల్లా కో కన్వీనర్ సుభాష్ చంద్ర ముదిరాజ్, వంశీ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ- వనపర్తి

దశాబ్ద కాలంలో వనపర్తి జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐడీఓ సీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని, పోలీసు శాఖ వారి గౌరవ వందనం స్వీకరించి, అమరవీరులకు నివాళులు అర్పించి, జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి వేణుగోపాల్, ఏ ఎస్ పి షాకీర్ హుస్సేన్, ఆర్డిఓ పద్మావతి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించామని మంత్రి అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన, కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభతరం అవుతున్నట్లు మంత్రి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తున్నదని, గతంలో ఎండిపోయిన చెరువులు, బీడు బారిన పొలాలు కనిపించేవని, ప్రస్తుతం మండుటెండల్లోనూ పుష్కలంగా నీటి సదుపాయం, పచ్చని పంట పొలాలు కనువిందు చేస్తున్నాయని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో త్రాగునీటి కోసం ప్రజలు సమస్యలు ఎదుర్కొనే వారిని, ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల కనెక్షన్లు ఇవ్వటం జరిగిందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని, తెలంగాణ ఉద్యమ అమరవీరులకి నివాళి అర్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కృషితో అనతి కాలంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకున్నదని, ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని మంత్రి అన్నారు. జిల్లాలో దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించి, విజయవంతం చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరాకు నాలుగు వేల చొప్పున అందించడం జరుగుతున్నదని, జిల్లాలో మొత్తం ఒక లక్ష 64 వేల 479 మంది రైతుల వ్యక్తిగత ఖాతాలకు రూ.1,602 కోట్ల 2 లక్షలు జమ చేయడం జరిగిందని మంత్రి వివరించారు. రైతు బీమా ద్వారా మరణించిన రైతు కుటుంబ వారసులకు భరోసా కల్పిస్తూ, ఇప్పటివరకు 2,743 మంది రైతుల వారసులకు రూ.137 కోట్ల 15 లక్షలు బీమా రూపంగా చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతు వేదికలు ఏర్పాటు చేసి రైతులలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడం జరుగుతున్నదని, జిల్లాలో 71 రైతు వేదికలకు రూ.15 కోట్ల 62 లక్షలతో ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లాలో వరి విస్తీర్ణం, నీటిపారుదల విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు.ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేస్తూ 1,027 మంది రైతులు 1823.3 హెక్టార్లలో 8 కోట్ల 11 లక్షల 11 వేల రూపాయల వ్యయంతో మొక్కలు నాటడం, పరికరాలను ఏర్పాటు జరిగిందని, పంట రాయితీ క్రింద మొత్తం రూ.168 లక్షల 58 వేలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. తీయ ద్వారా విడతల వారీగా 911 చెరువులను అభివృద్ధి చేసినట్లు ఆయన వివరించారు.పాలమూరు- రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 40 వేల ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరణ చేయడం జరిగిందని మంత్రి అన్నారు. జీవో నెంబర్,40 క్రింద 26 కోట్ల 32 లక్షల పరిపాలన అనుమతితో పది చెక్ డ్యాములలో ఎనిమిది చెక్ డ్యాముల నిర్మాణం పూర్తి చేసినట్లు, మిగిలిన రెండు పురోగతిలో ఉన్నట్లు మంత్రి వివరించారు. ఇందుకుగాను 9 కోట్ల 89 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మదనాపురం మండలంలోని సరళ సాగర్ ప్రాజెక్టు తెగిపోయిన కట్టను సుమారు 6 కోట్లతో మరమ్మత్తులు చేయించి, 10 గ్రామాలలో ఉన్న 4200 ఎకరాల ఆయకట్టుని స్థిరీకరించినట్లు మంత్రి వివరించారు. జిల్లాలో భూగర్భజల మట్టము 2.5 మీటర్లు పెరిగి, గణనీయంగా పెరుగుదలను నమోదు చేసిందని మంత్రి అన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అన్ని రంగాలకు 24 గంటల నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు, వ్యవసాయానికి ఉచిత నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలకు 75 శాతం, ఇతరులకు 50 శాతం సబ్సిడీపై పాడి పశువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో 12 కోట్ల 24 లక్షల వ్యయంతో 10 కోట్ల 94 లక్షల చేప పిల్లలను వివిధ చెరువులు, కుంటలలో ఉచితంగా వదలడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద చేపల చెరువులో నిర్మించుటకు జిల్లాలో 12 మంది లబ్ధిదారులకు 43 లక్షల 84 వేలను సబ్సిడీ ఇవ్వడం జరిగిందని






ఆయన తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 2022 -23 విద్యా సంవత్సరానికి జిల్లా కేంద్రంలో 150 మంది విద్యార్థులు వైద్య విద్య అభ్యసిస్తున్నట్లు మంత్రి తెలిపారు.17 కోట్లతో 180 పడకలతో గర్భిణి, ప్రసవానంతర వైద్య సేవలు, పుట్టిన పిల్లల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం పథకం క్రింద నిరుద్యోగ యువతకు 1,986 మందికి, 18 కోట్ల 89 లక్షల 46 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. పురపాలక సంఘం శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకులలో సౌత్ జోన్ లో వనపర్తి మున్సిపాలిటీ 51 వ ర్యాంకు సాధించి, రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు సాధించిందని మంత్రి తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం పథకం ద్వారా శాల విద్యార్థులకి వారానికి మూడు రోజులు గుడ్లు అందించడం జరుగుతుందని, ఇప్పటివరకు 45 కోట్ల 95 లక్షల 2 వేల 620 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు 1318 ఎకరాల భూమి సేకరించి, 51 కోట్ల 80 లక్షల రూపాయలను సంబంధిత రైతులకు నష్టపరిహారంగా చెల్లించడం జరిగిందని మంత్రి వివరించారు. సహకార శాఖ ద్వారా 53673 లీటర్ల క్రిమిసంహారక మందులు అమ్మగా 8 కోట్ల 52 లక్షల 61 వేల రూపాయలు సంపాదించడం జరిగిందని మంత్రి తెలిపారు. 21 రోజులపాటు నిర్వహించనున్న ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు.అనంతరం పాఠశాల, కళాశాల విద్యార్థులు, బాల భవనం చిన్నారులచే ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం వివిధ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన (15) స్టాల్స్ ప్రదర్శనలను ముఖ్య అతిథులతో కలిసి మంత్రి ప్రారంభించి, తిలకించారు. స్టాల్స్ ప్రదర్శన వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని బులియన్ మర్చంట్ కార్యాలయం నందు వనపర్తి పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ , మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ ఆచారి కి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన కృషిని ఉద్యమాన్ని గుర్తుకు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోహనా చారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసి దానిలో బడ్జెట్ కేటాయించి రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కటకం రమేష్ ఆచారి శ్యాంసుందర్రాచారి గోపీనాథ్ ఆచారి శివయ్య చారి ప్రకాశ చారి రాఘవాచారి మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో వివిధ కార్యాలయాలలో



అధికారులు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటు గురించి వివరించడం జరిగింది. ఆత్మకూర్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నందు చైర్మన్ గాయత్రి, తహసీల్దార్ కార్యాలయం నందు సింధుజ, మండల పరిషత్ కార్యాలయం నందు బంగారు శ్రీనివాసులు, మున్సిఫ్ కోర్టు నందు జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష ,మరియు అమరచింత పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మంగమ్మ ,తాసిల్దార్ కార్యాలయం నందు షేక్ చాంద్ పాషా ,మరియు వివిధ గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచులు జెండా ఆవిష్కరించారు. కార్యాలయాలను మామిడి తోరణాలతో విద్యుత్తు లైట్లతో అలంకరించారు.

వీపనగండ్ల : ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీపీ కమలేశ్వరరావు, తహసీల్దార్ కార్యాలయం దగ్గర తహసీల్దార్ పాండు నాయక్, పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై రామన్ గౌడ్, వ్యవసాయ కార్యాలయం దగ్గర మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్, మండల మహిళా సమైక్య భవనం దగ్గర మండల అధ్యక్షురాలు శాంతమ్మ, ఆసుపత్రి దగ్గర మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, సంగి నేని పల్లి లో గ్రామ సర్పంచ్ ఆర్ మౌలాలి, తూముకుంట లో గ్రామ సర్పంచ్ మనస మౌలాలి గోపాల్ దీన్నే లో గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్ ఆయా గ్రామాల్లో సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీకాంత్ జూనియర్ అసిస్టెంట్ రాఘవేందర్, ఎంపీ ఓ బద్రీనాథ్ నాయక్, ఏపీఎం రాజశేఖర్ రెడ్డి డాక్టర్ రాజశేఖర్ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ఆ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి : రేవల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రేవల్లి మండల్ ఎంపీపీ బంకల సేనాపతి జాతీయా జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎంపిటిసి శ్రీశైలం, కుర్మతి రెడ్డి, కో ఆప్షన్ కాజా, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రేవల్లి మండల నాయకులు ఎంపీటీసీ రాములు,మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు, సభ్యులు వంకేశ్వరం, అంజనమ్మ, రాములు , గ్రామ సర్పంచ్ గౌతమి / శివరాం రెడ్డి మరియు ఎంపీటీసీ రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ, మండలంలోని వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా జెండా ఎగురవేశారు. అలాగే మహనీయుల త్యాగాలు మరెన్నో విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : తెలంగాణ ప్రగతిని చాటి చెబుదామని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం పెబ్బేరు మండల పురపాలక కార్యాలయం మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి,కమిషినర్ అదిశేషు,కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్,సువర్ణ వెంకట్రాములు,గోపిబాబు ,రామకృష్ణ ,ఎల్లస్వామి ,చిన్న ఎల్లారెడ్డి,అశ్విని సత్యనారాయణ,పద్మా వేణుయాదవ్ గారు,మేకల సుమతి ఎల్లయ్య యాదవ్,మేనేజర్ గణేష్ బాబు,కో-ఆప్షన్ సభ్యులు ,ముత్తు పట్టణ మహిళలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ,అబ్రహం లింకన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై జగదీశ్వర్ రెడ్డి వ్యవసాయ కార్యాలయం ఆరోగ్య కేంద్రం సింగిల్ విండో కార్యాలయం మార్కెట్ యార్డ్ ఎంఈఓ కార్యాలయం తదితర కార్యాలయాలలో జాతీయ జెండా ఎగురవేశారు.



ఆత్మకూరులో..



వనపర్తిరూరల్‌లో..



కొత్తకోటలో..



పెబ్బేరులో..



రేవల్లిలో..



వీపనగండ్లలో..

'ఉపాధి హామీ కూలి రేట్లు పెంచాలి '

నవ తెలంగాణ- ఆత్మకూరు



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు శుక్రవారం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా వచ్చిందని ,ఈ పథకాన్ని ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అంచలంచెలుగా ఎత్తేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని ఇలాంటి చర్యలను కూలీలు రైతులు పేదలంతా వ్యతిరేకించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీస్తూ పేదలు, బలహీన వర్గాలు పనిచేసేటువంటి ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించడం దారుణమన్నారు. భవిష్యత్తులో ఉపాధి హామీ కూలీలకు ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, మరియు ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు వ్యవసాయ కూలీలు పేదలంతా ఏకతాటిపై రావాలని పిలుపునిచ్చారు. ఇట్టి సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు ,మరియు ఉపాధ్యక్షులు అజయ్ ,మండల నాయకులు ప్రసాద్ ,చిరంజీవి ,కృపా దానం, మహేందర్, మరియు వివిధ మండలాలకు చెందిన ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ముసలమ్మ నోట కేసీఆర్, ఆల సల్లగుండా



కొత్తకోట : నిండు ముసలమ్మ నోట ముఖ్యమంత్రి కేసీఆర్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి లు సల్లగుండాలి అనే మాట రావడంతో ఈ ముచ్చట సోషల్ మీడియాలో అల్ చల్ అవుతుంది. ఈ సంఘటన కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామం లో ఒక కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తున్న క్రమంలో ఒక ఇంటి దగ్గర ఆగి ఇంట్లో వున్న అవ్వ సవరమ్మ ను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చూసి ఆగారు. అవ్వతో కాసేపు ముచ్చటిస్తూ ఈ మాటలు అన్నది.అలాగే అవ్వ సవరమ్మ ఈ కాలంలో కొడుకులు కోడళ్ళ కన్న....కన్న బిడ్డల కెసిఆర్ నెలకు ఆసరా పింఛన్లను అందజేసి ఆదుకుంటుండు అని తెలిపింది. కెసిఆర్ నుండు నూరేళ్ళు బ్రతకాలని ఆమె ఆశీర్వదించారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి రేపటితో 10 వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా మొదటగా అవ్వ సవరమ్మ కు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్వీట్ తినిపించారు.

'ఐసీడీఎస్‌కు బడ్జెటును పెంచాలి '

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలో కొనసాగుతున్న ఐసిడిఎస్ కు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధుల కేటాయింపు పెంచాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం వనపర్తి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు శారద అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ "ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని ,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని కోరారు. ఐసిడిఎస్ కు ప్రమాదమైన 2020 నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలన్నారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు అమలు చేయాలని ,అంగన్వాడీ ఉద్యోగులకు పెన్షన్ ,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని, జిల్లాలో అనేక స్థానిక సమస్యలు పేరుకుపోతున్నాయని అధికారుల వేధింపులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పని భారం



పెరిగిందని, ఐసిడిఎస్ కు అంగన్వాడీ డిపార్ట్మెంట్ కు సంబంధం లేని పనులు అనేకం అదనపు పనులు చేయిస్తున్నారని చెప్పారు. నేడు ఒకవైపు అంగన్వాడి కేంద్రాలు నడపాలని, రెండో వైపు రెవెన్యూ అధికారుల ద్వారా బిఎల్ఓ డ్యూటీలు నడపాల్సి వస్తుంది అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలని అనేక రకాల పనులు ఒకే కాలంలో చేయాలని ఒత్తిడి చేయడం ఆన్లైన్లో హాజరు వేయలేదని వేతనాలు తగ్గించడం తదితర సమస్యలు జిల్లాలో అమలవుతున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. లేదంటే దశల వారి ఆందోళనలు పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. జూన్ 16న ఆదిలాబాద్ లో రాష్ట్ర జీపుజాత ప్రారంభమవుతుందని, జులై 10న ఆల్ ఇండియా డిమాండ్స్ డే 10 కిలోమీటర్లు నడక 10 కే వాక్ అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి. కవిత, జిల్లా నాయకులు రమాదేవి, కవిత, అరుణ, శారద తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



నవతెలంగాణ- కందనూలు

జిల్లా జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ సూపర్వైజర్లకు కనీస వేతనాలు వెంటనే అమలు చేయాలని జనరల్ ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దాదాపుగా 35 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనతో పని చేస్తున్న ఇప్పటివరకు వేతనాల పెంపు విషయంలో ప్రభుత్వం ఏమాత్రం చొరవ చూపలేదని ఆయన విమర్శించారు. జీవో నెంబర్ 60 అమలు చేసి అదనపు సిబ్బందిని పెంచాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికులకు రావాల్సిన రూ.16,500 వేతనం వెంటనే వచ్చేవిధంగా అదనపు సిబ్బందిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బాలకృష్ణమ్మ, రాధ, శాంతమ్మ, బాలమణి, అలివేల, నిరంజన్, వెంకటేష్, శేఖర్, బాలకృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో పాత పోలీస్ స్టేషన్ వద్ద 1కోటి 75 లక్షల నిధుల వ్యయంతో నూతన తాసిల్దార్ భవన నిర్మాణానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అదేవిధంగాఎస్సీ కమిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి భూమి పూజ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో తెలం గాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా మండలం పరిధిలోని చంద్రబండతాండలో 16 లక్షల నిధుల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం ప్రజాప్రతినిధులతో కలిసి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మండల బీఆ ర్ఎస్ అధ్యక్షుడు గణేష్‌రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, ఎంపీటీసీలు రవికుమార్, ఆంజనేయులు, సర్పంచులు ఆదేర్ల వెం కటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాగ్యమ్మ కురుమయ్య పాల్గొన్నారు.

నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

పెకొత్తపల్లి: మండలం పరిధిలోని మరికల్ నుంచి ఆలేరు వెళ్లే దారిలో ఉన్న వాగుపై రూ.4 కోట్ల 15 లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయ కత్వంలో గ్రామాలు ప్రగతిపథంలో నడుస్తున్నాయని, గతంలో లేనివిధంగా ప్రశాంతమైన వాతా వరణంలో పల్లెల్లో పాలన సాగుతోందని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్ర భుత్వం ముందుకు సాగుతోందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసినందుకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ మేకల గౌరమ్మచంద్రయ్యయాదవ్, సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు, జగన్, వార్డ్‌మెంబర్ ఈశ్వర్, మారేడు వెంకటమ్మ, శేఖర్, చిన్నయ్య పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ

- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



బల్మూరు: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం సమయంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చొరవ తీసుకుని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిందని.. తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పాదయాత్రలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని నర్సాయపల్లి గ్రామం మీదుగా అనంతవరం బల్మూరు, కొండనాగుల రాంనగర్ కాలరకు చేరుకున్నది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజ లు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. పాదయాత్ర కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క మా ట్లాడుతూ... తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోనియమ్మకు కృతజ్ఞతలు తెలపాలంటూ ప్రజలను కోరారు. పాదయాత్ర బల్మూరు మం డల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా తొమ్మిది వందల కిలోమీటర్లు పూర్త యిన సందర్భంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేశారు. పాదయాత్రలో మండల కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు..

- విలువైన వస్తువులు దగ్ధం..

నవ తెలంగాణ -వెల్దండ

మండలంలోని కేస్లి తాండ గ్రామపంచాయతీ తుమ్మలకుంట తాండకు చెందిన వర్త్యవత్ దేవి ఇంట్లో గురువారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు రేగాయి. దేవి వ్యవసాయ పని నిమిత్తం పొలంలోకి వెళ్లింది. గురువారం సాయంత్రం ఈదురుగాలతో కూడిన భారీ వర్షం కారణంగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కావడంతో ప్రమాదవశాత్తు ఇంట్లో మంటలు అంటుకున్నాయి. మంటలను ఆర్పేందుకు గ్రామస్తులు నీళ్లతో చల్లార్చే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇంట్లో ఉన్న మంచం, ఫ్రిడ్జ్, టీవీ, కూలర్, గృహోపకరణాలు, విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంతో దాదాపు రూ.1 లక్ష వరకు ఆస్తిన ష్టం జరిగిందని బాధితులు వాపోయారు. ప్రజాప్రతినిధులు అధికారులు, స్పందించి ప్రభుత్వం ద్వారా నష్టప రిహారం ఇప్పించాలని బాధితురాలు కోరారు.

కేసీఆర్ కృషి ఫలితమే తెలంగాణ

కోడేరు: కెసిఆర్ పుష్కరితంగానే తెలంగాణ సిద్ధించిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దురెడ్డి రఘువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణత్యాగం ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పాలనా సంస్కరణలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్ స్వామి, సీనియర్ నాయకులు శేఖర్‌రెడ్డి, ఖనాపూర్ కురుమయ్య, ఆది సోమనాత్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు కొమ్ము దానయ్య, యాదవ సంఘం అధ్యక్షులు శేఖర్, వార్డు మెంబెర్‌రాజు, స్కూల్ చైర్మన్ శేఖర్, హర్షన్న యువసేన మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, అగ్రికల్చర్ ఏవో శ్రీరామ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



దశాబ్ది ఉత్సవాలలో భాగస్వామ్యం కావాలి

నవతెలంగాణ- కల్వకుర్తి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో అన్ని శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గస్థాయి అధికారులతో ఆయన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు అన్ని శాఖల అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చిందని అన్నారు. సమావేశంలో సీఐ పార్థసారథి గౌడు, ఆర్డీవో రాజేష్ కుమార్, వెల్దండ జెడ్పిటిసి విజితా రెడ్డి, స్థానిక ఎంపీపీ మనోహర, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



కందనూలులో..



కల్వకుర్తిలో..

నవ తెలంగాణ -కందనూలు

సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం 9 ఏళ్ల స్వల్ప కాలంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకొందని ప్రజా సంక్షేమంలోనూ అభివృద్ధిలోను యావత్ భారతదేశానికే ఆదర్శప్రాయంగా నిలిచిందని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం అమరుల స్తూపం వద్ద నివాళులర్పించి అమరవీరులకు పుష్పాంజలి ఘటించి, జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. తెలంగాణ ప్రజల హృదయాలు ఆనందం, గర్వంతో నింపుకున్న సందర్భమని అన్నారు. తెలంగాణ కోసం ఎంతోమంది త్యాగాలు చేశారన్నారు. తెలంగాణ ఉద్యమ అమరవీరులకి, వారి అంకితభావానికి హృదయపూర్వకంగా నివాళి అర్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణ ప్రజల కోటి ఆశలు కొంగ్రొత్త చిగుర్లు తొడిగిన జూన్ 2 తెలంగాణ ప్రజల స్వప్నం సాకారమైన రోజు.. తెలంగాణ ఆవిర్భవించి పదోవసంతంలోకి అడుగుపెడుతోన్న వేళ.. అమరుల నెత్తుటి త్యాగాలను స్మరించుకుంటూ.. దశాబ్ది వేడులకు సర్వసన్నాహాలు చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం 9 ఏళ్ల స్వల్ప కాలంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకొందని ప్రజా సంక్షేమంలోనూ అభివృద్ధిలోను యావత్ భారతదేశానికే ఆదర్శప్రాయంగా నిలిచిందని అన్నారు. 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుకరిస్తుంది" అని చెప్పుకునే స్థాయికి చేరుకుందని ఇది తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాను అభివృద్ధి పథంలో ఉంచడానికి పనిచేస్తున్న జిల్లా యంత్రాంగానికి, మంత్రివర్యులకు, పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో దశాబ్ది ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు.నూతన కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ భవనాన్ని ఈనెల ఆరో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిం చుకోనున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, ఎస్పీ కే మనోహర్‌లతో కలిసి స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. విద్యార్థులను అభినందించి జ్ఞాపకాలను అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు రామచంద్రారెడ్డి చేత తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ పి ఉదయ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శాంతకు మారి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు మనుచౌదరి, మోతిలాల్, అదనపు ఎస్పీలు భరత్, రామేశ్వర్, ఆర్డీవో నాగలక్ష్మి డీఎస్పీ మోహన్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు పాండురంగయ్య, వెంకట శెట్టి, భగవంతురెడ్డి, మధుసూదన్ శెట్టి, యుగంధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి కావడంతో శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు. అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీలకు చెందిన నాయకులు గ్రామ పంచాయతీ కార్యాలయం సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం కృషి చేసిన త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కరుణశ్రీ, సింగిల్ విండో కార్యాల యం పై అధ్యక్షుడు జక్క రఘునందన్‌రెడ్డి, పశువైద్య కార్యాలయం వద్ద డాక్టర్ శ్రావణి, మండల రిసోర్స్ కేంద్రం వద్ద ఎంఈవో శ్రీనివాసులు, పీహెచ్‌సీ డాక్టర్ స్వప్న, పోలీస్‌స్టేషన్‌పై ఎస్సై శంషోద్దీన్, బీఆర్ఎస్ కార్యాలయం వద్ద పార్టీ మం డల అధ్యక్షుడు జోగుప్రదీప్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో కమల్ కుమార్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాల్లో శుక్రవారం తెలం గాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు వైభవంగా నిర్వహించారు. మండల కా ర్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాల యా లు విద్యాసంస్థలు కళాశాలలు స్వచ్ఛంద సంస్థలు పాఠశాలలలో జాతీయ పతా కాన్ని ఎగురవేసి గౌరవవందనం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొమ్ము మధు, తాసిల్దార్ కార్యాలయంలో జెడ్పీటీసీ సుమిత్ర, పోలీస్‌స్టేషన్లో ఎస్సై ప్రదీప్ కుమార్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ డి భాస్కర్‌రెడ్డి, సీఎల్ఆర్ విద్యాసంస్థలో కరస్పాండెంట్ వి రాజమహేందర్ రెడ్డి, తెలకపల్లిలో సర్పంచ్ సురేఖ బాలగౌడ్ పెద్దూరులో సర్పంచ్ శైలజ భాస్కర్ రెడ్డి గట్టు నెల్లికుదురులో సర్పంచ్ సుగుణబాబు గౌడ్, వివిధ గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్ రెడ్డి, తాసిల్దార్ కృష్ణయ్య ఎంపీడీవో జే భాస్కర్, ఎంపీటీసీలు ఆర్ రమేష్‌లక్ష్మమ్మ విజయలక్ష్మి, రైతుబంధు మండల అధ్యక్షుడు జి మాధవరెడ్డి పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. శుక్రవారం ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మా ట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేటితో పది సంవత్సరాలైనా సందర్భంగా మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో ఈ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ అంజిరెడ్డి, ఎం పీడీవో పవన్‌కుమార్, ఏవో నీతిరెడ్డి, ఏపీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కిష్టియానాయక్ జెండాను ఆవిష్కరణ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి పావని, పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

వంగూరు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా వాడవాడలో మణుగూరు మండల కేంద్రంలో తాసిల్దార్, మండలపరిషత్ పోలీస్‌స్టేషన్ కార్యాలయాలతోపాటు 27 గ్రామపంచాయతీలలో అధికారులు బాధ్యతాయుతంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ భీమమ్మ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలవుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీదు సర్పంచ్‌అక్కిలావణ్య ఉపసర్పంచ్ నర్మదా, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు శాంతలాలుయాదవ్, తాసిల్దార్ రాజునాయక్, ఎంపీడీవో విజయభాస్కర్, శంకర్‌నాయక్, పంచాయతీరాజ్ ఏఈ, మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కల్వకుర్తి పట్టణంలో పలుచోట్ల ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అవతరణ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ సత్యం మున్సిపల్ కార్యాలయంలో, స్థానిక ఎంపీపీ మనోహర ఎంపీడీవో కార్యాలయంలో అవతరణ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్‌తోపాటు వివిధ శాఖల అధికారులు నూతన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

తాడూర్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశా లల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు యారా రమేష్, గ్రామ సర్పంచ్ యాదమ్మ, గ్రామ సర్పంచ్ ప్రవీ ణ్‌రెడ్డి, పొలుమూరు గ్రామ సర్పంచ్ నాగయ్య సర్పంచ్ కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసులు, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రాము, రైతువేదిక కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి రమే ష్‌నాయక్, పశువైద్య కార్యాలయంలో వైద్యాధికారి మధు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆధర్ల వెంకటేశ్వర్‌రెడ్డి జెండాలను ఎగురవేశారు. అంగన్వాడీ కేంద్రావద్ద జెండా ఆవిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



తిమ్మాజిపేటలో..



తెల్కపల్లిలో..



బల్మూరులో..



పెద్దకొత్తపల్లిలో..



వంగూరులో..



తాడురులో..

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామానికి చెందిన శివ అనే యువకుడు బుధవారం సాయంత్రం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బా ధిత కుటుంబానికి 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుం బానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శివ విద్యుత్ ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

కోడేరు: మండల కేంద్రానికి చెందిన బాలపీరు గత కొన్ని రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల రాలేకపోయిన ఎంపీపీ కొండ రాధా సుధాకర్ రెడ్డి శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. బాల పీరు అకస్మాత్తుగా మృతి చెందడం చాలా బాధాకరమని వారు అన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.

మాజీ ఎంపీపీకి నివాళి

పెద్దకొత్తపల్లి: మండల మాజీ ఎంపీపీ పిల్లిగుండ్ల శ్రీనివాసులు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి సమాధి వద్ద పూలు వేసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ ఎంపీపీ శ్రీనివాసులు మృతిచెందడం పార్టీకి తీరని లోటని అతి చిన్న వయ స్సులో మృతిచెందడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ఆయనతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు రాష్ట్ర ఐక్య ఉద్యమాలు

నవతెలంగాణ- కల్వకుర్తి

ప్రమాదంలో పడ్డ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ అన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ జర్నల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి ఏడు వరకు కేవీపీఎస్ సామాజిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితబంధు రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మతోన్మాదుల ఆగడాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. లౌకిక ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు దళితులందరికీ దళిత బంధు పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేసి మను సంస్కృతిని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారతత్వం చేయడమే పనిగా నరేంద్ర మోదీ పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, జగన్, పుల్జాల అశోక్, కృష్ణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కందనూలు: జిల్లా కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. వివిధ జిల్లా నియోజకవర్గాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ హబీబ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొణిదల రాము, ఐఎన్‌టీసీ జిల్లా అధ్యక్షుడు తైలి శ్రీనివాసులు, ఎస్సీ జనరల్ సెక్రెటరీ పోలే భాస్కర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తిరుపతిగౌడ్, మాజీవార్డ్ నెంబర్ మహ్మద్ షబ్బీర్ మాజీ కౌన్సిలర్ ఎండీ గౌస్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. టీపీసీసీ సభ్యులు చింతలపల్లిజగదీశ్వర్‌రావుఆదేశానుసారం నిర్వహించినట్లుకాంగ్రెస్‌నాయకులు తెలిపారు.



పెద్దకొత్తపల్లిలో..

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్

నవతెలంగాణ- కందనూలు



జూన్ 11వ తేదీన నిర్వహించే గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈ పరీక్ష కేంద్రాల్లో 5130 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యుత, తాగునీరు, సీసీ కెమరాలు, తదితర సౌకర్యాలు పూర్తిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి పట్టణ కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు వెళ్లకుండా మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు నిబంధనలను అతిక్రమిస్తే భవిష్యత్‌లో ఎలాంటి పోటీ పరీక్షలు రాయకుండా డిబార్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- తాడూర్

ఈ నెల 6న నిర్వహించే కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు యారా రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రం లోని ఏర్పాటు చేసిన కార్యకర్తల సమా వేశం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 6న సమీకృత భవనాలు సీఎం కేసీఆ ర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. మండల వ్యాప్తంగా ఎనిమిది వేలకు తగ్గకుండా జనాలను సమీకరించే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్సీ చైర్మన్ సమద్‌పాషా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం మాసన్న, పర్వతాలు,అనుపటి శ్రీనివాసులు, మహేందర్ పాల్గొన్నారు.

11న "కవి సమ్మేళనం"

నవతెలంగాణ -కందనూలు

రాష్ట్ర తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సాహిత్య దినోత్సవం సందర్భంగా 11న నాగర్ కర్నూల్ పట్టణ సహకార సంఘం సమావేశ హాల్లో ఉదయం 10గంటల నుంచి "కవి సమ్మేళనం" ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనదలచిన జిల్లాలోని తెలుగు, ఉర్దూ కవులు ' లితెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతిలి" అనే శీర్షికపై వారి పద్య, గద్య కవితలు రాసి అట్టి కాపీని ఈ నెల 7వలోగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. జిల్లాలోని కవులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ధరూరు: ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని వివిధ మండలాల పరిధిలో మద్యం తాగి పట్టుబడిన 28 మంది వాహనదారులకు ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మైనార్లకు ఏట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు అతి క్రమిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయని మిమ్మల్ని నమ్ముకుని కుటుంబం ఉందన్న విషయాన్ని గుర్తించుకొని వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఎంఈవోకు సన్మానం

నవతెలంగాణ- నర్వ

మండల విద్యాధికారి జి లక్ష్మీ నారాయణ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన ఎంఈఓకు సన్మానించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎంఈవోకు వీడ్కోలు పలుకుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈవో ఎం.వెంకటయ్యకు ఆత్మీయ ఆహ్వాం పలుకుతూ సమావేశాన్ని నిర్వ హించారు. జెడ్పీపరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించి మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించి ఎంఈఓకు వీడ్కోలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ కుమార్, హెడ్మాస్టర్ రాజేష్, పెద్ద కడుమూర్ హెచ్ఎం నరసింహులు, పీఆర్టీయూ పెద్దలు సత్యనా రాయణ రెడ్డి, యస్ వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి వారణాసి శివశంకర్, మండల అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం



కోస్గిలో..

కోస్గి: నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేర్చినటువంటి తెలంగాణ తల్లి కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించరన్నారని ఏఐసీసీ డెలికేట్ సభ్యుడు వార్ల విజయకుమార్, మున్సిపాలిటీ అధ్యక్షుడు బెజ్జు రాములు అన్నారు. శుక్రవారం పట్టణంలోని శివాజీ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అమరులకు నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమంలో 1200 మంది అమరులయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ సోనియాగాంధీతోనే సాధ్యమైందన్నారు. వెనకబడిన కొడంగల్ నియోజకవర్గాన్ని అన్నిరం గాల్లో రేవంత్ రెడ్డి అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, యువజన అధ్యక్షులు టెంటు నరసింహ, కౌన్సిలర్లు గోవర్ధన్ రెడ్డి, భానునాయక్, నాయకులు నరేందర్ రెడ్డి, నాగులపల్లి శ్రీనివాస్, అచ్యుతా రెడ్డి, మైపాల్ రెడ్డి, విద్యాసాగర్, వెంకట్ రాములు పాల్గొన్నారు.

మల్దకల్ : మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి శంకర్ అన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరబాబు పాల్గొని మాట్లాడారు.. తెలంగాణ కోసం కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలు పోరాడి సాధించుకున్నారని అన్నా రు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లరెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ షేక్ జమాల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్ర, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పూల కర్బాకర్, అలెగ్జాండర్, జిల్లా అధికార ప్రతినిధి నందు, మండల అధ్యక్షుడు రఘునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్స ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొల్లకృష్ణయ్య, మల్లయ్య, జి గోవర్ధన్, హరీష్, అంజలిరెడ్డి, చిన్నారెడ్డి, శారదమల్లేష్, రామకృష్ణ, టేషన్ రఘు, రవి, గొల్ల రాజు, బొంత మొగులయ్య, పెంట మీదసత్తయ్య పాల్గొన్నారు.

నర్వ: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రప టానికి క్షీరాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి సూచన మేరకు మండల అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా నాయకులు డి కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శరణప్ప ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరర్ అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వివేకవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, అయ్య ప్పరెడ్డి, వెంకటేష్, రవికుమార్, మహేష్‌గౌడ్, మన్యం, ఆయాగ్రామాల కాం గ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

వంగూరు : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో రైతు వేదిక ఆవరణంలో సంబరాలు నిర్వహించినంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ బీమమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉత్సవాలకు ప్రభుత్వ కార్యాలయాల ముస్తాబు



నవతెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మల్లన్న మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం, రైతు మీదగా తదితర కార్యాలయాలు విద్యుత్ కాంతులతో ముస్తాబయ్యాయి. శనివారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు.

అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ప్రస్తుతం అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని పోలీస్ శాఖలో నూతన వాహనాలతో పాటు, కొత్త పోలీస్ భవనలు మరియు ఆధునిక టెక్నాలజీ పెరిగిందనీ దానికి అనుగుణంగానే మనమందరం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. పోలీసులంతా బాధ్యతాయుతంగా పనిచేసే ప్రజలకు సేవ చేయాలని సూచించారు. మనమంతా వృత్తి దైవంగా భావించి పనిచేయాలని సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలలో భరోసా కల్పిస్తూ స్నేహపూర్వక పోలీసుగా పని చేస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాన్నారు. అధికారులు సిబ్బంది క్రమశిక్షణ, డ్యూటీ మైండ్, మరింత బాధ్యతతో పనిచేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవల ను అందిస్తూ పోలీసుశాఖకు మంచిపేరు తీసుకరావాలని ఎస్పీ కోరారు. రాబోయే ఎలక్షన్స్‌ను దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుండి గ్రామాలపై దృష్టి సారించి ఇంకా బాగా పనిచే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (డీఏఆర్) నాగేంద్రుడు, డీఎస్పీలు కే సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐ రవి బాబు, ఆర్ఐలు డేవిడ్ విజయకుమార్, కృష్ణయ్య, ఎస్ఐలు పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖలో రైతు బీమా రైతు బంధు ఏర్పాటు చేసి రైతులలో నూతన ఉత్సాహం కలిగించినట్లు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా సబ్సిడీ కింద రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతు వేదికలు నిర్మించినట్లు తెలిపారు. ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఆయిల్ పామ్ మొక్కల పెంపకం సూక్ష్మ సేద్య పథకం ఉద్యానవన అభివృద్ధి పట్టు పరిశ్రమ చేపట్టినట్లు తెలిపారు. ఇంకా నీటి పారుదల శాఖ ద్వారా మిషన్ కాకతీయ తో చెరువులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ రైతులకు 24గంటల పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పరిశ్రమలు పనిచేయడానికి విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించడం జరిగిందని తెలిపారు. అలాగే పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమం వెనుకబడిన తరగతుల శాఖ, పౌరసరఫరాల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కే.వనజ ఆంజనేయులు గౌడ్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అనసూయ, గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ యం.జ్యోతి, జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు, జిల్లా ప్రజలు, విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు అమరవీరుల స్తూపం వద్ద చైర్ పర్సన్, ఎమ్మెల్యే, కలెక్టర్‌లు, ఎస్పీ నివాళులు అర్పించారు.

ధరూర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం తెలంగాణ శాసనసభ ఉపసభాపతి టి. పద్మారావు గౌడ్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం తెలంగాణ శాసనసభ ఉపస భాపతి టి. పద్మారావుగౌడ్ పరేడ్‌గ్రౌండ్‌లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ కోసం అసువులు బాసిన కుటుంబ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ సృజన, అదనపుకలెక్టర్ అపూర్వచౌహాన్, ఎమ్మెల్సీ చల్లా వెంకట రామిరెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, డాక్టర్ వీఎం అబ్రహం, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, గ్రంథాలయ చైర్మన్ రామన్‌గౌడ్, ఆర్డీవో రాములు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం బాల భవన్, ప్రగతి విద్యానికేతన్ విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నృత్య ప్రదర్శన గావించిన విద్యార్థిని విద్యార్థులకు మేమొంటోలు అందజేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని మండలంలోని శుక్రవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో మండల ఎస్సై శేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా లిస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఏఎస్సై పి. వెం కట్రాములు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పురపాలక సంఘం సంస్థ కార్యాలయంలో

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని పురపాలక సంఘం సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ హాజరై తెలంగాణ తల్లిచిత్రపటానికి పూలమాల వేసి జాతీయ పథకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లు కో- ఆప్షన్ మెంబెర్స్ మున్సిపల్ అధికారులు సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అలంపూర్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జడ్జి కమలాపురం కవిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం నిర్వహించారు. కోర్టులో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీపీ కార్తీక్, ఏజీపి నరసింహులు, న్యాయవాదులు తిమ్మారెడ్డి, సురేష్ కుమార్, శ్రీనివాసులు, వెంకటేష్, అడ్డాకుల మధు, గుమ్మడం మధు, సురేష్ మహారాజ్, కిషన్ రావు, గజేంద్ర గౌడ్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

మరికల్: మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో



సర్పంచ్ గోవర్ధన్ జెండా ఆవిష్కరణ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రామకోటి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదిసంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్‌మెంబర్లు, అధికారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మనపాడు: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని శుక్రవారం వివిధ గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కోట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, సూపరెంటెంట్ రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ ధరణి, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని శుక్రవారం ఆయా గ్రామాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

కోస్గి: ఉద్యమాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకా లను అందించి వారిని ఆదరిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మున్సిపల్ చైర్మన్ మే కల శిరీష రాజేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్న తెలంగాణ ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, జరిగిన అభివృద్ధిని దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలందరికీ వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జనార్ధన్, కౌన్సిలర్లు గోవర్ధన్‌రెడ్డి, భానునాయక్, ఇద్రిస్, మాస్టర్ శ్రీనివాస్, బందప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడ: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఇటిక్యాల: మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా ప్రధాన కూడలిలో ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకలు భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిచారు. అలంపూర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మంద శ్రీనాథ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో స్వరాష్ట్రంలో.. స్వపరిపాలనలో.. నిండైన విశ్వాసంతో.. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి దూసుకెళ్లిందన్నారు.. రాబోయే రోజుల్లో గౌరవ శాసన మండలి సభ్యులు చల్లా వెంకటామిరెడ్డి అన్న సహకారంతో అంతకు రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేసుకుందామని కొనియాడారు. జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ.. తెలంగాణ అమరవీరుల ఆశయాలు నెరవేరుతున్నాయని కొనియాడారు. నీళ్లు, నిధులు నియమాకాలు ప్రజలకు చేరవు తున్నాయని, మనం ఆశించిన తెలంగాణ నేడు అన్నిరంగాలలో వెలుగొందుచు న్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ హనుమంత్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాందేవ్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు సభ్యులు, ఎంపీపీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దామోదర్, ఎంపీడీవో రామయ్య, ఎంపీవో భరత్ కుమార్, అగ్రికల్చర్ గోవింద్, ఏపీఎం గౌస్, సర్పంచులు పెంట్లవెల్లి సర్పంచ్ సువర్ణమ్మ, కొండూరు గోపాలు, జటప్రోలు, గోప్లాపూర్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సింగవరం సర్పంచ్ చంద్రమ్మ, మల్లేశ్వరం సర్పంచ్ నాగరాజు, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిక్కొండ్ర రాములు, సువర్ణ, వార్డు మెంబర్లు నారోజువిజయలక్ష్మి, బండారి శాంతమ్మ, శివకుమార్, రవీందర్రెడ్డి, మాడుగుల స్వామి, అరుణ, శంకర్, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలి

నారాయణపేట టౌన్ : కోటకొండ మండల కేంద్రంగా ప్రకటించాలని తేదీ 02. 06 2023 నాడు11గంటలకు కోటకొండ భగత్ సింగ్ విగ్రహం నుంచి బైక్ ర్యాలీని గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రారంభించారు. అంతకుముందు కోటకొండ గ్రామపంచాయతీ దగ్గర కోటకొండ మండల కేంద్రంగా ప్రకటించాలని, రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. 24వ రోజు అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు కార్యకర్తలు దీక్షలో కుర్చు న్నారు. ఈ దీక్షలను గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. దాదాపు 500 బైక్‌లతో కోటకొండ నుంచి నారాయణపేట జిల్లా కేంద్రం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. అంబేద్కర్ చౌరస్తా బస్టాండ్ మీదుగా సెంటర్ చౌక్, సరాఫ్ బజార్, పాత బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌరస్తాకు చేరుకుని తెలంగాణ చౌరస్తాలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము శివకుమార్‌రెడ్డి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి, సత్య యాదవ్ బిజెపి జిల్లా ఉపా ధ్యక్షులు సీపీఎం జిల్లా నాయకులు బలరాం పాల్గొని ప్రసంగిస్తూ నారాయణపేట మండలంలో పెద్ద గ్రామమైన కోటకొండను తక్షణమే ప్రభుత్వం మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్నిరకాల అర్హతలు ఉన్న అనాధికారికంగా మండలంలో కొనసాగుతున్న కోటకొండను మండల కేంద్రంగా ఎందుకు ప్రకటిస్తలేరు అని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. దీనికి ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా తెలం గాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లా ఏర్పాటు అయిందన్నారు. ఎవరు ఇచ్చిన ఇవ్వ కపోయినా అన్నిపోరాటాలకు అండగా అడ్డా ఉన్న కోటకొండ, ఈరోజు మం డలానికి నోచుకోకు పోవడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి స్పందించి కోట కొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కోటకొండ, అభంగపూర్, తిరుమలపూర్ గనిమోని బండ, నమలపల్లి, బండ గొండ, మేక హనుమాన్ తండా, ఊట కుంట తండా, దేవుని తిరుమలాపూర్, బొమ్మను పాడు తదితర గ్రామాల ప్రజలు ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు కెంచీ శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ డివిజన్ కార్యదర్శి కే కాశీనాథ్, మండల సాధన సమితి కో కన్వీనర్స్ యాదగిరి, ప్రవీణ్ ,చెన్నప్ప ఎడ్ల రాజు, ప్రభంజన్ రావు, బాలకృష్ణ, బాలప్ప బీఎస్పీ నాయకులు రాజు, కోటకొండ సర్పంచ్ జయలక్ష్మి, కోటకొండ ఎంపీటీసీ కే సునీత, మాజీ ఎంపీటీసీ సరళ, సౌజన్య, ఎదురింటి లక్ష్మి, రవి, రాజు, నరసింహులు, వెంకట్ రాములు, చెన్నారెడ్డి, నారాయణ, అంజి, బలరాం, సుభాన్ రెడ్డి, హాజీ, సలీం, సాయి, ప్రజాపంతా, బిజెపి, కాంగ్రెస్, సీపీఎం, బీఎస్పీ, ఇతర ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నేతలతోపాటు ఆయా గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.



బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మనం ఇతరులకి సాయపడే విషయంలో పండ్లనిచ్చే చెట్టులా ఉండాలి చెట్టుకి ఇవ్వడమే తెలుసు మంచి మనుషులు అంతే ఇతరులకి సాయం చేయడం తప్ప వారి స్వార్థం కోసం ఎప్పుడు ఏమి ఆశించరనే నానుడి నిజం చేస్తున్నారు. 2004 - 2005 పదోతరగతి బాల్యమిత్రులు పదోతరగతి వరకు చదువుకున్న బాల్య మిత్రులకు ఏ ఆపద వచ్చినా సాయం చేసుకుంటూ తిమ్మాజిపేట మండ లంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. తిమ్మాజిపేట మండలంలో అప్పాజీపల్లి గ్రా మా నికి చెందిన రావుఫ్ తమ కుమారుడికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో దాదాపుగా రూ. 5 లక్షల వరకు ఆస్పత్రిలో ఖర్చయిందని విషయం తెలుసుకున్న బాల్య మిత్రుడి కుటుంబాన్ని సందర్శించి రూ. 20వేల రూపాయలు నగదు ఆర్థిక సాయం అందించారు. బాల్య మిత్రుడికి ఆర్థికసాయం చేసిన వారిలో హనుమంత్ నాయక్, రాము, శివ, రాజు తదితరులు ఉన్నారు.





ఇటిక్యాలలో..



ఊట్కూర్‌లో..



ధరూర్‌లో..



అలంపూర్‌లో..



మరికల్‌లో..

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ఊట్కూర్: ప్రభుత్వం పేదల అభివృద్ధితోపాటు ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తుందని ప్రభుత్వం చేపట్టిన ఉచిత కంటి వెలుగు పరీక్షలను ప్రజలు సద్వినియోగం పరుచుకోవాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నపొర్లలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటివెలుగు కార్యక్రమం ద్వారా ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు వస్తున్నాయన్నారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కంటి సమస్యలతో బాధపడే వారి ఇబ్బందులను తొలగించేందుకు సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, ఈ ర్షత్ గ్రామప్రజలు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు వేలం పాట

ఉండవల్లి: వక్ఫుర్డ్ భూమి రైతులకు బహిరంగంగా వేలపాట ద్వారా విక్రయించేందుకు తాసిల్దార్ వీరభద్రప్ప ప్రకటన ద్వారా వెల్లడించారు. పుల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో 163 సర్వే నెంబర్లు 62.73 ఎకరాలు, 520 సర్వే నంబర్లు 27 ఎకరాలు 523 సర్వే నెంబర్లు ఏడెకరాలు చొప్పున వేలం పాట వేస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న రైతులందరూ ఇది బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని కోరారు. పాల్గొనే రైతులు ముందస్తుగా పదివేలు చెల్లించి పాటలో పాల్గొనాలని వారు కోరారు.

ఎస్సీ మోర్చా కార్యవర్గ సమావేశం

నారాయణపేట టౌన్ : ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా బీజేపీ అధ్యక్షుడు కృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పి. శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సీమోర్చా రాష్ట్ర కన్వీనర్ ఎస్.విజయ కుమార్, సాయిరాం రాష్ట్ర కార్యదర్శి జిల్లా వివిధ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు లప్ప అశోక్, కోండయ్య, ఆశప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితుల్ని ముఖ్యమంత్రి చేస్తానని సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట తుంగలో తొక్కాడని, దళితులకు 3 ముడేకారాల భూమి ఇస్తానని చెప్పి ఇవ్వలేదనీ, రైతులకు లక్షా రూపాయలు మాఫీ చేయలేదని, డబుల్ బెడ్రూంలు, దళిత బంధు కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమమంలో కే.ప్రభాకర్‌వర్ధన్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి, కిరణ్‌కుమార్, ఎంపీటీసీ జీకే నర్సింహులు పాల్గొన్నారు.

12వ వార్డులో కంటి వెలుగు ప్రారంభం

నారాయణపేట టౌన్: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు జిల్లా కేంద్రంలో కొనసాగుతున్నది. మున్సిపాలిటీ పరిధిలోని 12అవార్డులో శుక్రవారం వార్డు కౌన్సిలర్ వరలక్ష్మి కథలప్ప కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, బీఆర్ఎస్ నాయకులు దొడ్డి కథలప్ప (కార్తీక్), గడ్డం వినోద్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా .. పలువురికి గాయాలు

నర్వ: మండల పరిధిలోని రాయికోడు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురుకి గాయాలయ్యాయి. దేవరకద్ర మండలం గుడిబండ గ్రా మానికి చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు మక్తల్ మండలం భూత్పూరులో జరిగిన డోలహరోహణ కార్యక్రమానికి ఆటోలో వెళ్లారు. డోలారోహణ అనంతరం తిరిగి అదే ఆటోలో గుడిబండ గ్రామానికి వెళ్తుండగా రాయికోడు భూ చెరువువద్ద ఆటో బోల్తాపడింది. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలైయ్యాయి. ఆటోలో వెళుతున్న సమయంలో రాయికోడు మధ్యలో భూ చెరువు వద్ద పొలంలో ఉన్న గేదె సడెన్‌గా రోడ్డుపై అడ్డు రావడంతో కంట్రోల్ కాకపోవడంతో ఆటో పక్కనే ఉన్న పెంట కుప్పలో పడిపోయింది. బాధితులు సహాయంకోసం ఎదు రుచూస్తున్న సమయంలో రాయికోడ్ గ్రామానికి వెళ్తున్న నవతెలంగాణ రిపోర్టర్ మల్లన్న కోటి శంకర్ తన మానవత్వాన్ని చాటాడు. బాధితులను చూ సి వారిని పరిశీలించి అంబులెన్స్‌కు కాల్ చేసి, పోలీసులకు సమాచారం ఇ చ్చారు. అంబులెన్స్ సమయానికి రాకపోవడంతో రాయికోడు గ్రామానికి చెంది న కందుకూరి రాము బొలెరో వాహనాన్ని పిలిపించి బాధితులను తక్షణ చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్సను ఇప్పించారు. వారిని మెరుగైన వైద్యం కోసం మహబూబ్నగర్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై ఇలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై విక్రం తెలిపారు.